


# స్వగృహ సంగీతోత్సవాలు

## భమిడిపాటి సోమయాజి

పరబ్రహ్మమూర్తికి యిద్దరు కొడుకులు. పెద్దవానికి పెళ్ళయింది. పెద్ద కోడలు సంగీత లక్ష్మి. శాస్త్రీయ సంగీతం నేర్చుకుంది. సంగీతమంటే చాలా మక్కువ. సంగీత లక్ష్మి అనే పేరు బారసాల నాడు పెట్టిందే కాని, బిరుదు మాత్రం కాదు.

పరబ్రహ్మమూర్తికి సంగీతమంటే చాలా యిష్టం! మెల్లి మెల్లిగా సంగీతం మీద మోజు సన్నగిల్లుతోంది. పెద్ద కోడలు సంగీత సాధనమంటూ, తెల్లారకట్ల లేచి, హాలులో కూర్చుని, పాడడం మొదలుపెడుతుంది. ఆయనకి పెద్ద వయస్సవడం వలన, నిద్ర సరిగ్గా పట్టదు. ఏ తెల్లారకట్లో పడుతుంది. కొంచెం నిద్ర పట్టే సమయానికి కోడలు సంగీత సాధన ప్రారంభిస్తుంది.

"సాధించెనే ఓ మనసా.. సమయానికి తగు మాటలాడెనే" అనే కీర్తనతో తగులుకుని, ఆయనకి నిద్రాభంగం కలిగిస్తుంది. ఏమిటో ఖర్మ! సరిగ్గా నిద్రపట్టే సమయానికే, యీ కీర్తన మొదలుపెట్టి నా నిద్రా సమయంలో కష్టపెడుతోందని బాధపడడం తప్ప ఏం చెయ్యలేని నిస్సహాయ స్థితిలో వున్నాడు పరబ్రహ్మమూర్తి. ఇదే మాట తన సహధర్మచారిణి, సరస్వతితో అంటే ఆవిడ "నేనేం చేస్తాను చెప్పండి. కొంతమంది ఏదైనా యిట్టే నేర్చేసుకుంటారు. మరి మన కోడలికి యీ కీర్తనలెందుకు అబ్బటం లేదో తెలియటం లేదు. మీరు వెళ్ళి వాళ్ళ అబ్బినడగండి ఒకసారి" అంది ఆవిడ.

"ఏమమ్మా! నీకా 'సాధించెనే' అనే కీర్తన రాక పోతే, కొన్నాళ్ళు దాన్ని పక్కన పెట్టి, యింకొకటి నేర్చుకోమ్మా. నేనెందుకు చెబుతున్నానంటే మనకే దైనా వస్తువు దొరకలేదనుకో.. వెతికి వెతికి విసిగిపోయేకంటే, సరే! దాని అమ్మకడుపు మాడా. అదే దొరుకుతుందిలే అని వదిలేస్తే, చచ్చినట్టు ఆనక అదే దొరుకుతుంది" అంది అత్తగారు.

"సరే అత్తయ్యగారూ! మీరు చెప్పినదీ బాగానే వుంది. ఒకసారి మా నాన్నగారికి యిలానే జరిగింది. కళ్ళజోడు చొక్కాజేబులో పెట్టుకుని పొద్దు

నంతా వెతికారు. మధ్యాహ్నం ఒంటిగంటైనా ఆ కళ్ళజోడు దొరకలేదు. ఆఖరికి, విసుగొచ్చి మంచం మీద పడుకున్నారు. అలసట వలన గుండెల్లో నెప్పి వచ్చినట్లయి ఎడమవైపు చెయ్యి పెట్టుకున్నారు. అంతే! ఆయన జేబులో వున్న కళ్ళజోడు చేతికి తగిలింది. ' ఇక్కడున్నావా చిట్టితల్లీ' అనుకుంటూ వెంటనే కళ్ళకి పెట్టుకున్నారు''

''పోన్లే అమ్మా! భగవంతుడు ఆ గుండె ఎడమవైపు పెట్టడం మంచిదైంది. అదే కుడివైపుంటే కళ్ళజోడు దొరక్కపోను'' అంది అత్తగారు.

ఆ మర్నాడు తెల్లారకట్ల కోడలు సంగీత సాధన మళ్ళీ మొదలుపెట్టింది. అత్తగారు చెప్పినట్లు 'సాధించెనే' అనే కీర్తన ఆపేసి, 'బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే' అనే అన్నమాచార్య కీర్తన సాధన చెయ్యడం మొదలు పెట్టింది. మామగార్కి 'పరబ్రహ్మం' అని ఎవరో పిలిచినట్లైంది. నిద్రలేచి, హాల్లోకి వచ్చి ''నన్నెవరైనా పిలిచారా అమ్మాయి!'' అని కోడల్ని అడిగారు.

''లేదు మామయ్యగారూ! నేనిక్కడే వున్నాను. ఎవరూ పిలవలేదే'' అంది.

''ఏమోనమ్మా! మంచి నిద్రలో వున్నాను. పరబ్రహ్మం అని ఎవరో పిలిచినట్లయింది. అంతే మెళకువ వచ్చేసింది''

''ఏదైనా కలేమో మామయ్యగారూ''

''అంతే అయి వుంటుందిలే'' అని వెళ్ళిపోయి మళ్ళీ బుద్ధిగా పడుకున్నారు మావగారు. కాని నిద్రపట్టలేదు. కోడలు తనకి నిద్రాభంగం సాధించెనే అనుకుంటూ పడుకున్నారు.

'బ్రహ్మమొక్కటే' కీర్తన పాడితే, మళ్ళీ ఆయనకి నిద్రాభంగం కలిగి, తను అబద్ధమాడినట్లు తెలుస్తుందని, 'కలయిదనీ నిజమిదనీ తెలియదులే, బ్రతుకింతేనులే' అనే సినిమా పాట, సమయానికి తగినట్లు పాడుకుంది. అయినా శాస్త్రీయ సంగీతం మానేసి యీ సినిమా పాటలేమిటని, మళ్ళీ 'సాధించెనే' అనే కీర్తన మొదలుపెట్టింది.

అత్తగారు లేచి ''అమ్మాయ్! పెద్ద వాళ్ళు చెబితే వినాలి. నిన్ను ఆ కీర్తన సాధన చెయ్యడం ఆపెయ్యమన్నాను కదా'' అంది.

''ఆ కీర్తన 'సమయాన్ని పట్టి మొదలు పెట్టానని' చెప్పే ధైర్యం లేక ''మరచిపోయి మొదలుపెట్టాను. ఏమీ అనుకోకండి అత్తయ్యగారూ!'' అంది.

* * *

ఒకసారి కోడలు అత్తగారితో అంది ''మనకి యింత పెద్ద హాలు వుందికదా. యీ ఏడాది త్యాగరాజోత్సవాలు మనింట్లో చేద్దామండి''

ఇదే విషయం పరబ్రహ్మంగారితో చెప్పారు.

''అయ్యో! చాలా కష్టమమ్మా. నీకొక్కదానికే సంగీతం వచ్చు. రోజూ నువ్వే పాడితే ఆరాధనోత్సవాలు రక్తికట్టవన్నాడాయన'' ఎలా అయినా బాధ లేకుండా చేసుకుందామని.

''అదేమిటి మామయ్యగారూ! మా పెద్దక్కయ్యా, మా చెల్లెలు, మా యిద్దరు మేనత్తలూ కూడా సంగీతంలో ప్రావీణ్యం కలవారే. వాళ్ళని ఒక పదిరోజులిక్కడ దింపేస్తాను'' అంది ఉత్సాహంగా కోడలు.

''పోన్లెండి. కోడలు ముచ్చట పడుతోంది'' అంది సరస్వతి.

''సరే.. కానివ్వండి. అంతా పైవాడి దయ'' అన్నాడు పరబ్రహ్మం.

''మాకు మీ ఆమోద ముద్ర లభించడం అదృష్టం'' అంది కోడలు.

* * *

'సంగీతోత్సవాలు' అని తెలియపరిచే బోర్డు ఎలా రాయించాలనే విషయంపై చాలా చర్చ జరిగింది.

'స్వగృహ సంగీతోత్సవాలు' అని రాయించడానికి నిర్ణయం తీసుకునేముందు బాగుండదు 'స్వగృహ ఫుడ్స్'లా వుంటుందని కొంతమందన్నారు. పరబ్రహ్మం గారింట్లో జరుగుతున్నాయి కనుక ఆయన పేరు జత చేసి ''సంగీత పరబ్రహ్మోత్సవాలు'' అని రాద్దామని కొంతమందన్నారు. బ్రహ్మోత్సవాలు గుళ్ళలో జరుగుతాయి కనుక యీ పేరు బాగుండదన్నారు. రాను రాను వ్యవధి లేకపోయింది. ''అయితే అయింది 'స్వగృహ ఫుడ్స్'కి సామీప్యం వుంటే వుందని ఆఖరికి 'స్వగృహ సంగీతోత్సవాలు' అనే బోర్డే ఖాయపరిచారు. ఈ బోర్డు దేదీప్యమానంగా వెలుగుతూండగా ఉత్సవాలు మొదలయ్యాయి.

ఆ బోర్డుకి పగలూ రాత్రీ దీపాలే. ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి తొమ్మిది వరకూ కీర్తనలే.

మొదటిరోజు వచ్చిన వారు మొదట్లో చాలా



## అక్కినేనిని ఓ ఇంటివాడిని చేసిన 'సువర్ణ సుందరి'

అంజలి పిక్చర్స్ 'సువర్ణసుందరి' సినిమా *1957* మే పదవ తేదీన విడుదలయింది. ఇటు తెలుగులోనూ, అటు తమిళంలోనూ అఖండ విజయం సాధించడంతో ఆదినారాయణరావు, అంజలీదేవిలు మొదట దాన్ని హిందీలో పేరా డబ్బింగ్ చేదామని అనుకున్నారు. బొంబాయిలో పాటల రికార్డింగ్ ఆరంభించారు. భరత్‌వ్యాస్ రచయిత. పాటల్లో స్వరాల మెరుపులకు పరమానందభరితురాలయ్యిన లతా మంగేష్కర్ ఇంతమంచి సినిమా మళ్లీ పేరా డబ్బింగ్‌గా రావడమేమిటని పోట్లాడి ఈ దంపతులిద్దరిచేతా దాన్ని 'సువర్ణ సుందరి' పేరిట స్ట్రెయిట్ వెర్షన్ చేయించింది .అంతేకాదు తనకు అంత మంచి పాటలు ఇచ్చినందుకుగాను ఆ సినిమాకు చాలా తక్కువ పారితోషికం తీసుకుంది. హిందీచిత్రంలో కూడా అక్కినేని, అంజలీదేవి నటించారు. తమ పాత్రలకు తామే డబ్బింగ్ చెప్పుకున్నారు. రామానంద్ సాగర్ సినిమాల్లో తప్పనిసరిగా కనిపించే కుమ్‌కుమ్ మరో ముఖ్యపాత్ర ధరించింది. *1958* నవంబర్ ఏడవ తేదీన సువర్ణసుందరి విడుదలయింది. ఆదినారాయణరావుకు హిందీ లో ఇది తొలిసినిమా. అయినా ఆయనకు అక్కడి సంగీతప్రియులు బ్రహ్మరథం పట్టారు. ఆ ఏడాది బొంబాయి ఫిలిం జర్నలిస్టుల సంఘం జాతీయ స్థాయిలో ఆయన్ని ఉత్తమ సంగీతదర్శకునిగా ఎన్నుకుంది. ఆ సందర్భంగా దక్షిణ భారత చలనచిత్ర సంగీత కళాకారుల సంఘం ఆదినారాయణరావుకు మదరాసులో అపూర్వ సన్మానం చేసింది. సువర్ణసుందరి సినిమా అంజలీపిక్చర్స్‌కు కాసులవర్షం కురిపించింది. ఆదినారాయణరావు దంపతులు అక్కినేనికి పారితోషికం బదులు తమ ఇంటి పక్కనేవున్న తమకే చెందిన స్థలాన్ని కానుకగా ఇచ్చారు. ఆ తరువాత అక్కినేని తన అభిరుచులకు అనుగుణంగా ఎంతో ముచ్చటపడి అక్కడ ఇల్లు కట్టుకున్నారు. అయితే ఆ ఇంట్లో ఆయన ఎక్కువ సంవత్సరాలు వుండలేదు. తెలుగు పరిశ్రమను భాగ్యనగరానికి తరలించే వుద్దేశంతో తన మకాం మద్రాసునుంచి హైదరాబాద్ మార్చవలసి వచ్చింది. దానితో తనకు ఆప్తుడైన ఆదుర్తి సుబ్బారావుకు ఆ ఇల్లు అమ్మేశారు. ఆ తరువాత ఆదుర్తీ అందులో ఎక్కువ రోజులు వుండలేదు. ఆయన్నుంచి ఆ ఇల్లు సావిత్రికి వెళ్లింది. తర్వాత ఆమె చేతినుంచి కూడా జారిపోయింది.

ఉత్సాహంగా ఉన్నారు.

పరబ్రహ్మంగారి కోడలు ''పక్కల నిలబడి కొలిచే ముచ్చట' పాడేముందు, పరబ్రహ్మంగారు అంటే మా మామగారు. నా పితృసమానులు. ఎక్కడున్నా వచ్చి మా అత్తగారైన సరస్వతి గారి పక్కన నిలబడాలి'' అంటూ మైక్‌లో చెప్పింది. అందరూ చప్పట్లు కొట్టారు. పరబ్రహ్మంగారు వినయంతో సరస్వతి గారి పక్కన నిలబడ్డారు. అప్పుడు ఆ 'పక్కలా నిలబడి' అనే కీర్తన పాడింది. నిజంగా మీ కోడలు 'సంగీతలక్ష్మే'' అంటూ ''కోడలు తెల్లారకట్ల లేచి మామగార్ని పెట్టే బాధ గురించి తెలియని వారు'' మెచ్చుకున్నారు.

''ఆ! ఏదోలెండి వెర్రి పిల్ల'' అంది దిష్టి తగులుతుందేమోనని అత్తగారు.

తర్వాత 'సాధించెనే' కీర్తన పాడబోతున్నట్లు మైకులో చెప్పారు. మామగారు గబగబా వెళ్ళి ''యీ కీర్తన పాడే సమయం యిదికాదు. సమయం ఆసన్నమైనప్పుడు పాడుదుగాని. యీ ఉత్సవాల ఆఖరి రోజులోపులో, బాగా నేర్చుకుని పాడుదువుగాని'' అని కోడలి చెవిలో మెల్లిగా చెప్పారు.

తెలివైన కోడలు ''మనసులోని మర్మము తెలుసుకో'' అనే కీర్తన పాడింది.

* * *

ఉత్సవాలు రెండో రోజున, మొదటి రోజున వచ్చిన వారిలో మచ్చుకొకరైనా రాలేదు. ఎందుకైనా మంచిదని రోజూ ఉదయం, సాయంకాలం కూడా కాఫీ, టిఫిన్లు ఏర్పాటు చేశారు.

కోడలి యిద్దరు మేనత్తల్లో ఒకావిడ, మూడోరోజు పొద్దున్నే, అన్నీ మంచి కీర్తనలే పాడుతానంటూ తగులుకుంది. కొన్ని త్యాగరాజ కీర్తనలు పాడిన తర్వాత యిప్పుడింకో త్యాగరాజ కీర్తనంటూ ''ఏ తీరుగ నను దయచూసెదవో- ఇనవంశోత్తమ రామా... క్రూర కర్మములు నేరక చేసితి, నేరములెంచకు రామా'' అంటూ మొదలుపెట్టింది.

ప్రేక్షకుల్లో ఎవరో గట్టిగా అరిచారు. ''తల్లీ! అది త్యాగరాయ కీర్తన కాదు! భక్త రామదాసు కీర్తన'' అని.

పిచ్చికోపంతో ఆవిడ ''ఏదో ఒకటి విని చావండి. ఇంటా బయటా ప్రతీవాళ్ళు చెప్పేవాళ్ళే. వినడానికి వచ్చిన వాళ్ళు చక్కగా విని వెళ్ళాలి. అంతేగాని, మాకు పాఠాలు చెప్పడమెందుకు? ఆ కాఫీ టిఫిన్లెందుకు పెడుతున్నామనుకున్నారు. ఇటువంటివి సర్దుకుపోవడానికే. అసలు జనానికి విశ్వాసమే లేదు'' అంది.

ఈ దెబ్బతో సగంమంది ఆ కాఫీ టిఫిన్ల డబ్బులిచ్చేస్తామని, పరబ్రహ్మంగారి దగ్గరికి కోపం వెళ్ళారు.

''వద్దు బాబూ! ఆవిడ మాట కఠినం. మనస్సు వెన్న ముద్ద'' అన్నారు పరబ్రహ్మంగారు.

''మనస్సులో దూరి చూస్తామా. మాటని బట్టే కదా మనిషిని అర్థం చేసుకుంటామన్నారు'' వాళ్ళు.

ఆరోజు కార్యక్రమం అలా ముగిసింది.

* * *

ఆ మర్నాడు కోడలు రెండో మేనత్త ప్రోగ్రామ్. ఆ ముందురోజు వచ్చిన వారెవరూ మళ్ళీ రాలేదు.

''ఎందరో మహానుభావులు అనే కీర్తనతో ప్రోగ్రామ్ మొదలవుతుంది'' అని మైక్‌లో చెప్పారు.

ఆవిడ యీ కీర్తన మొదలు పెట్టేముందు ''అసలు అన్నమయ్య రాసిన అన్ని కీర్తనలలలోనూ యీ కీర్తన చాలా అద్భుతమైనది'' అంది.

''అమ్మా! మహాతల్లీ! ఆ కీర్తన అన్నమయ్య రాసింది కాదు. త్యాగరాజస్వామి రాసిన పంచరత్న కీర్తనలలో ఒకటి'' అని అరిచారు శ్రోతల్లో ఒకరు.

''ఏదో ఒకటి ప్రతిదానికీ గొడవే. నిన్న మా అక్కయ్య పాడుతూంటే ఫలానా కీర్తన త్యాగరాజుది కాదు భక్తరామదాసుది అని నానా రభసా చేశారు. మమ్మల్ని ఉసురుపెట్టిన వాళ్ళెవరూ బాగు పడలేదు. అయినా ఎవరు రాసేరనేది ముఖ్యం కాదు. దానిలో వున్న భక్తిరసం ఆస్వాదించండి. బుద్ధిగా వినండి. అందరూ వెళ్ళి కాఫీ టిఫిన్లు ఆరగించండి'' అంది సంగీతలక్ష్మి రెండో మేనత్త.

''ఆరగించవయ్య రామ అతివతోడను'' అనే అన్నమయ్య కీర్తన పాడమన్నాడొకతను.

''అది దీక్షితార్ కృతి'' అనలేం తెలియని వాళ్ళు శ్రోతలుగా వస్తే యిలాగే వుంటుంది అంది స్టేజ్‌పై వున్న సంగీత విద్వాంసురాలు.

''ఏదో ఒకటి! మీరు రోజూ తప్పు చేసినా తప్పులేదు. మేం ఒక తప్పు చెబితే తప్పు. అసలీ ఉత్సవాలకి రావడమే పెద్ద తప్పు. మళ్ళీ జన్మలో యిటువంటి తప్పు చెయ్యను. నేనిక యిటువంటి ఉత్సవాల్లోంచి శాశ్వతంగా తప్పుకుంటున్నాను'' అని బయటికి వెళ్ళిపోయాడు ఒకతను.

ఇవన్నీ చూసి పరబ్రహ్మంగారు చాలా బాధపడ్డారు. ఆయన స్టేజిమీదకెళ్ళి, ''తొలినే చేసిన పూజాఫలమా.. అనే కీర్తనతో ఈ కార్యక్రమం ముగుస్తుంది. ఈ కార్యక్రమమే కాదు యీ స్వగృహ సంగీతోత్సవాలే ముగుస్తాయి'' అన్నారు.

శ్రోతల్లో ఒకరు ''అలా ముగించడం చాలా తప్పు. మీరు చేసిన పూజాఫలమో, మేం చేసిన పూజాఫలమో ఏది ఏమైనా 'మంగళం జయ మంగళం'అనే కీర్తన పాడకుండా ఏదీ ముగియకూడదు'' అన్నారు.

అయిదుగురు వచ్చి ''రోజూ వస్తే, ఆఖరి రోజున బహుమతులు యిస్తామన్నారు కదా. దాని మాటేమిటి. మేం అయిదుగురం మా పనులు మానుకుని, ఆఖరిరోజు బహుమతులు యిస్తారని బోల్డు శ్రమతో వస్తున్నాం'' అన్నారు.

''బహుమతులా! బొంగా! నే బ్రతికి బాగుంటే వచ్చే సంవత్సరం చూద్దాం'' అన్నారు పరబ్రహ్మంగారు.

ఆ ఉత్సవాలు అతి కష్టమ్మీద ముగించారు.

* * *

పరబ్రహ్మంగారి రెండో కొడుక్కి మాత్రం, ''శాస్త్రీయ సంగీతమొచ్చా, లలిత సంగీతమొచ్చా, అసలు పాడగలవా'' అని అనేక ప్రశ్నలేసి, గొంతు విప్పలేదని చాలా రూఢిగా తెలుసుకుని ఒక పిల్లని కోడలిగా తెచ్చుకున్నారు.

''పోన్లే బాబూ! గొప్ప అదృష్టం. యీ రెండో కోడలు కూడా పాడేది అయ్యుంటే, యిద్దరు పాడు కోడళ్ళూ కలిసి, తెల్లారకట్ల లేచి, నా నిద్రా సమయానికి పాడి నా నిద్ర చెడగొట్టి, నా ఆరోగ్యం పాడుచేసేవారు'' అన్నారు పరబ్రహ్మంగారు.

